క్లుప్తంగా

నిధులు మంజూరు చేయాలని మంత్రికి వినతి



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

రామడుగు: మండలంలోని కొక్కెరకుంట గ్రామ విశ్వబ్రాహ్మణ సంఘం స్థలానికి ప్రహరీ ఏర్పాటుకు నిధులు మంజూరు చేయాలని కేంద్ర మంత్రి బండి సంజయ్‌కుమార్‌కు ఆదివారం వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో కొక్కెరకుంట వీరబ్రహ్మేంద్ర స్వామి సంక్షేమ సంఘం అధ్యక్షుడు మ్యాదారం వెంకటస్వామి, నాయకులు కట్ట రవీందర్, గొల్లపల్లి మల్లయ్య, జూపాక మురళి, లక్ష్మీనారాయణ, మహేష్, లక్ష్మణ్ పలువురు పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ



వాహనాలు తనిఖీ చేస్తున్న ఏఎస్సై కమల

హుజూరాబాద్: పట్టణంలో ఆదివారం ఏఎస్‌ఐ కమల ఆధ్వర్యంలో పోలీసులు వాహనాల తనిఖీ నిర్వహించారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని, వాహనాలకు సంబంధించిన పత్రాలను వెంట ఉంచుకోవాలని, హెల్మెట్, సీట్‌బెల్ట్ ధరించి వాహనాలు నడపాలని సూచించారు. మద్యం తాగి వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వాహనదారులను హెచ్చరించారు. పోలీస్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం



మార్కెట్ చౌరస్తాలో చలివేంద్రంప్రారంభిస్తున్న మున్సిపల్ కమిషనర్ నాగరాజు, తదితరులు

చొప్పదండి: వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ప్రధాన కూడళ్లలో చలివేంద్రాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని మున్సిపల్ కమిషనర్ కీర్తి నాగరాజు అన్నారు. ఆదివారం పట్టణంలోని మార్కెట్ చౌరస్తాలో ఎస్‌బీఐ బ్యాంకు క్లర్క్ పిట్టల అనూష గ్రాండ్ పేరెంట్స్ జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభించారు. వివిధ పనుల నిమిత్తం పట్టణానికి వచ్చే ప్రయాణికులు చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ ప్రశాంత్ కుమార్, కల్పన, రాజలక్ష్మి, మధు, రాజు, నెరుమట్ల మల్లేశం, పెద్దెల్లి శ్రీనివాస్, వడ్లూరి శ్రీనివాస్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

మన్‌కీ బాత్ వీక్షించిన నాయకులు

జమ్మికుంట: పట్టణంలోని హౌజింగ్‌బోర్డు కాలనీ 165వ బూత్‌లో బీజేపీ నాయకులు ఆదివారం మన్‌కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షించారు. పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్‌రావు మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోదీ మన్ కీ బాత్ కార్యక్రమంతో దేశ ప్రజలకు దేశంలోని ఉండే అనేక రకాల విషయాలను తెలియజేస్తున్నారని మనసులోని మాటతో ప్రజలకు సందేశం ఇవ్వడం గొప్ప విషయమన్నారు. కార్యక్రమంలో నాయకులు జీడి మల్లేశ్, పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు, మేదరి సంఘం జిల్లా అధ్యక్షుడు మదిరే రవి, మోడెం రాజు, బూరగుపల్లి రాము, ఉడుగుల మహేందర్, సంతోష్‌రెడ్డి, బాషబోయిన కొంరయ్య, పసునూటి శివ, మంజుల సాయి, సతీష్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.

కొవ్వొత్తులతో నివాళి



చొప్పదండి: ర్యాలీ నిర్వహిస్తున్న పాస్టర్లు

శంకరపట్నం: మండలంలోని కేశవపట్నం అంబేద్కర్ విగ్రహం వద్ద ఆదివారం రాత్రి పాస్టర్ ప్రవీణ్‌పగడాలకు కొవ్వొత్తులతో నివాళి అర్పించారు. తెలంగాణకు చెందిన పాస్టర్ ఆంధ్రప్రదేశ్‌లో సమావేశం ముగించుకొని తిరిగి వస్తుండగా మతోన్మాదులు హత్య చేశారని ఆరోపిస్తూ శాంతియుత ర్యాలీ నిర్వహించారు. ఆయన మృతిపై సమగ్ర దర్యాప్తు చేయాలని డిమాండ్ చేశారు. అంబేడ్కర్ విగ్రహం నుంచి కరీంనగర్– వరంగల్ హైవే వరకు ర్యాలీ తీశారు.

చొప్పదండి: పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతికి కారకులైన దోషులను పట్టుకొని కఠినంగా శిక్షించాలని కోరుతూ పట్టణంలోని పాస్టర్లు శాంతి ర్యాలీ నిర్వహించారు. దోషులను పట్టుకునేందుకు ఏపీ ప్రభుత్వానికి తెలంగాణ ప్రభుత్వం సాయం చేయాలని విజ్ఞప్తి చేస్తూ హోలీషాలోం చర్చి నుంచి ప్రధాన రోడ్డు వరకు శాంతిర్యాలీ నిర్వహించారు.

పంచాంగ శ్రవణం.. ప్రత్యేక పూజలు

సాక్షినెట్‌వర్క్: చొప్పదండి, హుజూరాబాద్, మానకొండూర్, హుస్నాబాద్ నియోజకవర్గాల్లోని ప్రజలు ఆదివారం ఉగాది పండుగను ఘనంగా జరుపుకున్నారు. ప్రధాన ఆలయాలతోపాటు పల్లెల్లోని ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం విశ్వావసు నామ తెలుగు సంవత్సర పంచాంగ శ్రవణం నిర్వహించారు. అనంతరం భక్తులకు పచ్చడి పంపిణీ చేశారు. వివిధ పార్టీల కార్యాలయాల్లోనూ పంచాంగ శ్రవణం నిర్వహించారు. రాబోయే ఏడాది విశేషాలను ప్రజలకు వివరించారు. మానకొండూర్ మండలం కొండపలకల శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో ఆలయ అర్చకుడు రఘురామాచార్యుడు ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణం నిర్వహించగా ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ హాజరయ్యారు. ఎమ్మెల్యేకు ఆలయ పూజారులు, ధర్మకర్తలు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ప్రత్యేక పూజలు అనంతరం ఎమ్మెల్యేకు ఆశీర్వచనాలు అందజేశారు. ఆలయ ప్రహరీ నిర్మాణ విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా నిధులు మంజూరుకు హామీ ఇచ్చారు. శంకరపట్నం మండలం కొత్తగట్టు మత్స్యగిరీంద్ర స్వామి ఆలయంలో ఆలయ అర్చకుడు శేషం మురళీధరాచార్యులు పంచాంగ శ్రవణం చేశారు. అపరభద్రాద్రి ఇల్లందకుంట శ్రీసీతారామచంద్ర స్వామి దేవస్థానంలో ప్రధాన అర్చకుడు శేషం రామాచార్యుల ఆధ్వర్యంలో ఉగాది వేడుకలు నిర్వహించారు. ప్రజలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు,మొక్కులు చెల్లించుకున్నారు. చొప్పదండిలోని జ్ఞాన సరస్వతి ఆలయంలో పంచాంగ శ్రవణంలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పాల్గొన్నారు. అలాగే తైవాన్ తెలుగు అసోసియేషన్ (టీటీఏ) ఆధ్వర్యంలో ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నామని హుజూరాబాద్ డివిజన్ సైదాపూర్ మండలం జాగీర్‌పల్లి గ్రామానికి చెందిన అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కామని సత్యం తెలిపారు. తెలుగు ప్రజలతో పాటు తైవాన్, ఇతర దేశాల ప్రజలు పాల్గొన్నారని తెలిపారు. ఈసందర్భంగా నిర్వహించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయని వివరించారు.



చొప్పదండి: పంచాంగ శ్రవణంలో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం





హుజూరాబాద్: తైవాన్‌లో ఉగాది వేడుకల్లో తెలుగు ప్రజలు, పాటపాడుతున్న కామని ప్రాంజశ్రీ



హుజూరాబాద్: కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఉగాది వేడుకలు నిర్వహిస్తున్న పార్టీ శ్రేణులు



శంకరపట్నం: కన్నాపూర్ ఆంజనేయస్వామి ఆలయంలో..



శంకరపట్నం: కొత్తగట్టు మత్స్యగిరీంద్రస్వామి ఆలయంలో..



జమ్మికుంటలో పంచాంగ శ్రవణ



ఇల్లందకుంట: శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో..

ఘనంగా పోచమ్మ బోనాలు



శంకరపట్నం: మొలంగూర్‌లో పోచమ్మ బోనాలు



హుజూరాబాద్: తుమ్మనపల్లిలో...

శంకరపట్నం: మండలంలోని మొలంగూర్ గ్రామంలో ఆదివారం పోచమ్మ బోనాలు నిర్వహించారు. మహిళలు పోచమ్మతల్లికి బోనాలు, నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

జమ్మికుంట: మున్సిపల్ పరిధిలోని మొత్కులగూడెం గ్రామంలో ఉగాది పర్వదినం పురస్కరించుకొని పోచమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు. డప్పుచప్పుళ్లు, మేళతాళాల మధ్య ఊరేగింపుగా నెత్తిన బోనంతో మహిళలు ఆలయానికి చేరుకొని పోచమ్మ తల్లి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ పొనగంటి సంపత్, మాజీ కౌన్సిలర్లు రాము, విజయలక్ష్మిమల్లయ్య, శ్రీలత గ్రామస్తులు పాల్గొన్నారు.

హుజూరాబాద్: మండలంలోని తుమ్మనపల్లిలో ఆదివారం పోచమ్మ బోనాలు నిర్వహించారు.



జమ్మికుంట: మొక్కులు చెల్లించుకుంటున్న భక్తులు

గ్రామంలోని మహిళలు డప్పు చప్పుళ్ల మధ్య నెత్తిన బోనాలతో ఊరేగింపుగా పోచమ్మ దేవాలయానికి వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. కుటుంబాలను, పాడి పంటలను చల్లగా చూడాలని వేడుకున్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

హుజూరాబాద్: దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలని, తెలంగాణ బీసీ బిల్లును పార్లమెంట్‌లో ఆమోదించి, తొమ్మిదో షెడ్యూల్‌లో చేర్చాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీలో బీసీ ఆజాదీ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు జక్కని సంజయ్‌కుమార్ ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్నారు. దీక్షకు సంఘీభావంగా ఏప్రిల్ 1వ తేదీ నుంచి హుజూరాబాద్‌లో బీసీ ఆజాదీ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే నిరవధిక రిలే నిరాహార దీక్షను విజయవంతం చేయాలని బీసీ ఆజాదీ ఫెడరేషన్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు కుడికాల భాస్కర్ తెలిపారు. ఆదివారం పట్టణంలోని చాకలి ఐలమ్మ విగ్రహం ఎదుట రిలే నిరాహార దీక్షకు సంబంధించిన పోస్టర్ ఆవిష్కరించారు. పదిహేను రోజులుగా ఢిల్లీలో అన్ని రాజకీయ పార్టీల నాయకులను, పార్లమెంటు సభ్యులను కలుస్తూ కులగణన కోసం ఒప్పిస్తున్నారని, ఏప్రిల్ ఒకటో తేదీ వరకు స్పష్టత ఇవ్వని పక్షంలో ఆమరణ దీక్ష దిగుతామని ప్రకటించారని ప్రభుత్వం నుంచి ఇప్పటివరకు స్పందన లేదని ప్రాణాలకు తెగించి బీసీల కోసం ఢిల్లీలో పోరాటం చేస్తున్న ఆయనకు మద్దతుగా రాష్ట్రవ్యాప్తంగా పోరాటం చేయబోతున్నామని తెలిపారు. కార్యక్రమంలో బీసీ ఆజాదీ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వ్యాసబట్టు మధుసూదన్ రాజు, కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు చిలుకమారి శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు జినుకల లక్ష్మణరావు, గాజవెల్లి మనోహర్, ఇప్పకాయల సాగర్ తదితరులు పాల్గొన్నారు.

పేదల కోసం సన్నబియ్యం పథకం

చొప్పదండి: కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సన్నబియ్యం పథకాన్ని ఆదివారం మండల కేంద్రంలో చొప్పదండి మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్, మాజీ మున్సిపాల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజభూమారెడ్డి ప్రారంభించారు. పేదల కోసం పథకం చేపట్టారని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు నిజానపురం చందు, నాయకులు పెరుమాండ్ల గంగయ్యగౌడ్, మునిగాల సుధాకర్‌గౌడ్, ముద్దం తిరుపతిగౌడ్ పలువురు పాల్గొన్నారు.



పథకాన్ని ప్రారంభిస్తున్న కొత్తూరి మహేశ్

సన్మానం

హుజూరాబాద్: పట్టణానికి చెందిన ప్రముఖ కవి, నాటక రచయిత, నంది అవార్డు గ్రహీత రావుల పుల్లాచారిని ఆదివారం పట్టణ ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో పలువురు పుర ప్రముఖులు సన్మానించారు. ఇటీవల ప్రపంచ నాటక దినోత్సవ సందర్భంగా హైదరాబాద్ రవీంద్రభారతిలో పుల్లాచారి సన్మానం పొందారు. ఈనేపథ్యంలో ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించారు. హుజూరాబాద్ పేరు రాష్ట్రవ్యాప్తంగా నిలిచే విధంగా చేసిన పుల్లాచారిని కొనియాడారు. నాటక రంగానికి సేవ చేస్తున్న ఆయనకు మరిన్ని అవార్డులు, సత్కారాలు లభించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ తాళ్లపల్లి శ్రీనివాస్‌గౌడ్, భీమగోని సురేష్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు సంఘం ఐలయ్య, రిటైర్డ్ హెచ్‌ఎం వేల్పుల రత్నం, కళాకారుడు బండ కిషన్, ప్రభాకర్, కొలిపాక సారయ్య, రామ్ శంకర్ గౌడ్, శివ దయాల్ సింగ్, సాదుల రవీందర్, న్యాయవాది కొత్తూరి రమేష్, డాక్టర్ శేఖర్, రవి, సారయ్య, మల్లయ్య, డిష్ రమేష్, రమణాచారి, సాంబశివరెడ్డి, భాస్కర్ పాల్గొన్నారు.



పుల్లాచారిని సన్మానిస్తున్న పట్టణ ప్రముఖులు

భూమిపూజ



భూమిపూజ చేస్తున్న బీజేపీ నాయకులు

మానకొండూర్: మండలంలోని లలితాపూర్ గ్రామంలో మల్లికార్జునస్వామి ఆలయ మండపం, సీసీ ఫ్లోరింగ్‌కు బీజేపీ నాయకులు ఆదివారం భూమిపూజ చేశారు. ముందుగా ఆలయంలో పూజలు చేశారు. అనంతరం గ్రామంలో ప్రధాన మంత్రి మన్‌కీ బాత్ కార్యక్రమం వీక్షించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు కంది రాజిరెడ్డి, మాజీ అధ్యక్షుడు రాపాక ప్రవీణ్, బీజేపీ మండల ఉపాధ్యక్షుడు వెల్మా రెడ్డి రాజేందర్‌రెడ్డి, దాడి శ్రావణ్, మర్రి లచ్చయ్య, కాల్వ సాయికుమార్, మార్క సంపత్, నల్లంగి గట్టయ్య, మారంరవి, కోరుకంటి ప్రవీన్, నాగరాజు, ప్రవీన్, కొమ్మగల్ల సురేశ్ బాబు పాల్గొన్నారు.

టికెట్ కౌంటర్ ప్రారంభం



పూజలు చేస్తున్న నర్సింహారెడ్డి, చంద్రారెడ్డి



గన్నేరువరం: ఉగాది పర్వదినం సందర్భంగా మండలంలోని శ్రీమానసాదేవి ఆలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన కౌంటర్‌ను ఆలయ గౌరవ అధ్యక్షుడు బద్దం చిన్న నర్సింహారెడ్డి, చైర్మన్ ఏలేటి చంద్రారెడ్డి ఆదివారం ప్రారంభించారు. ప్రత్యేక దర్శనం, లడ్డూ, ముడుపులకు సంబంధించి భక్తులు టోకెన్ టికెట్ ఆలయంలో తీసుకునేవారు. ఆలయం ఎదుట ఇటీవల ప్రత్యేక కౌంటర్ గది నిర్మించారు. భక్తుల సౌలభ్యం కోసం ఏర్పాటు చేసిన కౌంటర్‌లో టికెట్స్ తీసుకోవాలని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. పండుగ సందర్భంగా భక్తులు శ్రీ మానసాదేవిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ డైరెక్టర్లు, భక్తులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

కరీంనగర్‌టౌన్: విద్యానగర్ మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆదివారం మహాశక్తి ఆలయంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ఆవిష్కరించారు.

కరీంనగర్: తెలంగాణ మున్నూరు కాపు ఉద్యోగులు, విశ్రాంతి ఉద్యోగుల జిల్లా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆదివారం ఎమ్మెల్యే గంగుల కమలాకర్ నివాసంలో ఆవిష్కరించారు. సంఘం జిల్లా అధ్యక్షుడు వీరబుచ్చయ్య, ప్రధాన కార్యదర్శి కామ సతీశ్, కోశాధికారి శ్రీనివాస్ , సంయుక్త కార్యదర్శులు రాజన్ బాబు, సంఘం బాధ్యులు పాల్గొన్నారు.

నిత్యావసర సరుకుల పంపిణీ



తిమ్మాపూర్: సరుకులు పంపిణీ చేస్తున్న దావు సంపత్ రెడ్డి

తిమ్మాపూర్: ముస్లింలకు అండగా రమేశ్ అన్న కానుక ఏటా నిర్వహిస్తున్నట్లు మాజీ సర్పంచ్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రావుల రమేశ్ అన్నారు. రంజాన్ సందర్భంగా మండలంలోని నుస్తులాపూర్‌లో ముస్లింలకు ఆదివారం నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం అన్ని మతాలకు గుర్తింపు, ముఖ్య పండుగలకు కానుకలు అందించిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లింలను పట్టించుకోవడం లేదన్నారు. కార్యక్రమంలో నాయకులు నూనె సురేశ్, వంగల శ్రీనివాసరెడ్డి, అనిల్, దాడి మొండయ్య, గట్టయ్య, వంగల సంజీవరెడ్డి, ఇనుకొండ రాజిరెడ్డి, ఎన్నం బాల్‌రెడ్డి, వంగల పెద్ద శ్రీనివాస్ రెడ్డి దొంత రమేష్ పురం బాబు రమేష్ కనకయ్య రాజయ్య, ముస్లింలు అజ్జు భాయ్, అఫ్రోజ్, మోయిన్ ,ఖాసీం, రఫీ, అఖిల్ పాషా, అస్లాం, అజమ్,అమీన్ పాల్గొన్నారు.

రామకృష్ణకాలనీలో…

మండలంలోని రామకృష్ణకాలనీలోని ముస్లింలకు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు దావు సంపత్‌రెడ్డి ఆదివారం నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. పండుగను కుటుంబ సభ్యులతో సంతోషంగా జరుపుకోవాలన్నారు. కార్యక్రమంలో నాయకులు మాచర్ల అంజయ్య గౌడ్, అలువాల కుమార్, మాచర్ల అనిల్ గౌడ్, తోటపల్లి గణేష్, శ్రీనివాస్ గౌడ్, రాజిరెడ్డి, మధు సంపత్, చెందు, అనిల్, సుభాని పాషా, చాంద్ పాషా, రహమాన్, అజుఫర్, ఉభేదు, అన్వరుల్ల, హఫీజ్, మినహాజు, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

గంగాధర: మండలంలోని మంగపేట శివారులో పేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ సందర్భంగా మైత్రీ గ్రూప్స్ చైర్మన్ కొత్త జయపాల్‌రెడ్డి నిత్యావసర సరుకులు సమకూర్చగా మిత్రమండలి సభ్యులు ఆదివారం అంజేశారు. కార్యక్రమంలో మజీద్ కమిటీ చైర్మన్ సయ్యద్ ఇమామ్, మిత్రమండలి సభ్యులు కంకణాల విజయేందర్‌రెడ్డి, పొన్నం పర్శరాములు, గుర్రం రాజిరెడ్డి, పెంచాల మల్లేశం, కరుణాకర్‌రెడ్డి, రాసూరి సంజీవ్, వైద భరత్, బైరీ గంగారెడ్డి, లింగాల లింగయ్య,షేక్ కాసీం, హుస్సేన్, కరీం పాల్గొన్నారు.



కానుక అందిస్తున్న మాజీ సర్పంచ్ రావుల రమేశ్



జమ్మికుంట: పట్టణంలో..

జమ్మికుంట: పట్టణంలోని ఖాదర్ అలీమా మసీద్‌లో 22వ వార్డు బీఆర్‌ఎస్ అధ్యక్షుడు మంద రాజేశ్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు నిర్వహించారు. రాష్ట్రంలో కులమతాలకు అతీతంగా పండుగలు జరుపుకోవాలన్నారు. కార్యక్రమంలోమసీదు కమిటీ అధ్యక్షుడు ఎండీ జకీర్, మత గురువు ఎండీ సల్మాన్, కమిటీ సభ్యులు సలీం, మల్లికార్జున్, ఎర్ర సతీష్, ముస్లిం యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పండుగకు పస్తులు

కరీంనగర్‌రూరల్: దేవుడు కరుణించిన పూజారి వరమియ్యడం లేదనే చందంగా గ్రామపంచాయతీ కార్మికుల పరిస్థితి మారింది. గతేడాది కాలంగా నిధుల్లేక సతమవుతున్న పంచాయతీలకు ప్రభుత్వం మల్టీపర్పస్ వర్కర్స్ సిబ్బందికి వేతనాలు మంజూరు చేస్తూ ఇటీవల ఉత్తర్వులు జారీ చేసింది. అయితే కొన్ని గ్రామపంచాయతీల్లో ప్రత్యేక అధికారులు ఒక నెలజీతం మాత్రమే చెల్లించగా మరికొన్ని గ్రామపంచాయతీల్లో ఇంతవరకు వేతనాలు చెల్లించకపోవడంతో కొత్త సంవత్సరం ఉగాది పండుగకు కార్మికులు పస్తులుండాల్సిన పరిస్థితి ఏర్పడింది. జిల్లాలోని 318 గ్రామపంచాయతీల్లో పనిచేస్తున్న 1365 మంది కార్మికులకు ప్రభుత్వం జనవరి, ఫిబ్రవరి నెల వేతనాలు రూ.2,59,35,000 మంజూరు చేసింది. మార్చి నెల వేతనాన్ని నిలిపివేశారు. ఆయా గ్రామాల ప్రత్యేక అధికారులు పంచాయతీ కార్మికులకు ఒక్కొక్కరికీ నెలకు రూ.9500 చొప్పున బ్యాంకుఖాతాల్లో జమ చేశారు. గతేడాది అక్టోబరు, నవంబరు నెల వేతనం ట్రెజరీ నుంచి విడుదల కాకపోవడంతో నిలిచిపోయింది. గతేడాది పెండింగ్‌లో ఉన్న రెండు నెలలవేతనంతో పాటు మార్చి నెల వేతనాలను కూడా చెల్లించాలని కరీంనగర్ మండల పంచాయతీ కార్మికుల సంఘం అధ్యక్షుడు అంజిరెడ్డి కోరారు.

నేడు సన్నాహక సమావేశం

శంకరపట్నం: కేశవపట్నంలో సోమవారం జై బాపు, జైభీమ్, జైసంవిధాన్ దేశవ్యాప్త పాదయాత్ర సన్నాహక సమావేశం నిర్వహించనున్నామని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బస్వయ్య తెలిపారు. శ్రీ వెంకటేశ్వర్ ఫంక్షన్ హాల్‌లో మధ్యాహ్నం 3 గంటలకు సమావేశం నిర్వహించనున్నామని తెలిపారు.